ప్రజాశక్తి
బుధవారం 18 సెప్టెంబర్ 2024
5
శ్రీ సత్యసాయి





బత్తలపల్లి కూడలిలో వాళీ బిందెలతో సరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

తాగునీటికోసం మహిళల ఆందోళన

ప్రజాశక్తి బత్తలపల్లి

తాగునీటి సమస్యలపై బత్తలపల్లి ఎస్సీకాలనీ, యల్లమ్మ కాలనీకి చెందిన మహిళలు బత్తలపల్లి కూడలిలో ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఎఎస్ఐ సోమశేఖరమూర్తి, హెడ్ కానిస్టేబుల్ నాగరాజు వారితో మాట్లాడారు. అనంతరం రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కమతం కాటమయ్య ఆధ్వర్యంలో కాలనీలోని మహిళలు ఎంపీడీవో కార్యాలయం ముందు బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. దీంతో ఈవోఆర్డీ దివాకర్, ఆర్ డబ్ల్యూఎస్ ఏఇ వరలక్ష్మి మహిళలతో మాట్లాడారు. మహిళలు తమ సమస్యలను అధికారులకు ఏకరువు పెట్టారు. పంచాయతీ మోటార్లు మరమ్మతులకు గురవ్వడంతో నీటి సరఫరా నిలిచిపోయిందన్నారు. నెల రోజులుగా నీటి సరఫరా ఆగిపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. దీనికి తోడు గ్రామాల్లో చేతి పంపులు పనిచేయడం లేదన్నారు. వ్యవసాయ బావుల వద్దకు వెళ్లితే వారు కూడా నీటిని పట్టనివ్వడంలేదన్నారు. చిన్న పిల్లలకు స్నానం కూడా చేయలేని పరిస్థితి ఉందన్నారు. అధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాతంగి కాళమ్మ, అలివేలమ్మ, నాగేంద్రమ్మ, నారాయణమ్మ, మీనిగి పుల్లమ్మ, లీముల నారాయణమ్మ, లక్ష్మీదేవి, పెద్దర్క, పుష్పావతి, ఓబులమ్మ, కుల్లాయప్పతో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

ఫలించిన పోరాటం

- అధికారులతో తాగునీటి సరఫరా కార్మికుల చర్చలు సఫలం
- బకాయి వేతనాలు, పిఎఫ్, ఇఎస్ఐ చెల్లించేలా కలెక్టర్ హామీ
- కలెక్టర్ హామీతో నిరవధిక సమ్మె విరమణ
- 13 రోజులుగా సిఐటియు ఆధ్వర్యంలో కొనసాగిన సమ్మె

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

తాగునీటి సరఫరా కార్మికుల పోరాటం ఫలించింది. పెండింగ్ వేతనాలు, పిఎఫ్, ఇఎస్ఐ ఇతర సమస్యలపై సిఐటియు ఆధ్వర్యంలో శ్రీసత్యసాయి, శ్రీరామిరెడ్డి తాగునీటి సరఫరా కార్మికులు గత 13 రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెపై అధికారులు స్పందించారు. మంగళవారం ఉదయం కలెక్టర్, శ్రీ సత్యసాయి బోర్డు కమిటీ ఛైర్మన్ డా॥వి.వినోద్ కుమార్ సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు, శ్రీ సత్యసాయి, శ్రీరామ్ రెడ్డి కార్మికుల యూనియన్ నాయకులతో కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈతో కలిసి చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబులు కార్మికుల సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. 13 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆయనకు అందజేశారు. స్పందించిన కలెక్టర్ బకాయి వేతనాలను రెండు, మూడు విడతలుగా చెల్లించే ఏర్పాటు చేస్తామన్నారు. సత్యసాయి తాగునీటి పథకం కార్మికులకు సోమవారం నుంచి వేతనాల చెల్లింపులు జరుగుతున్నాయని చెప్పారు. శ్రీరామ్‌రెడ్డి తాగునీటి కార్మికులకు మంగళవారం రాత్రికి వారి ఖాతాల్లో వేతనాలు జమవుతాయని తెలిపారు. పిఎఫ్ చెల్లింపులు తప్పకుండా జరిపేలా కాంట్రాక్టర్లను ఆదేశిస్తామని చెప్పారు. ఇఎస్ఐ చెల్లింపులనూ చేపడతామని హామీ ఇచ్చారు. క్వాలిటీ కంట్రోల్, క్వాలిటీ అసెస్మెంట్ నిర్ణయం ప్రభుత్వ స్థాయిలో ఉందని, ఆ సమస్యను కూడా కార్మికులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. సత్యసాయి బోర్డు కమిటీ సమావేశం రెండు నెలలకు ఒకసారి జరుగుతున్న నేపథ్యంలో ఆ సమావేశంలో కార్మిక సంఘాలుగా వచ్చి సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. చర్చల సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు మాట్లాడుతూ తాగునీటి కార్మికులందరూ ఒకే పని చేస్తున్నా వేతనాల్లో వ్యత్యాసం ఉందన్నారు. అలా కాకుండా సమాన పనికి సమాన వేతనం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కొందరు కార్మికులకు వేతనాలు చాలా రోజులుగా పెండింగ్ పెట్టారని, వారందరికీ పూర్తి స్థాయిలో వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.



కలెక్టర్‌తో చర్చలు నిర్వహిస్తున్న సిఐటియు, తాగునీటి సరఫరా నాయకులు




విజయోత్సవ ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.ఓబులు

నిరవధిక సమ్మె విరమణ.. విజయోత్సవ ర్యాలీ

సమస్యల పరిష్కారంపై చర్చల సందర్భంగా అధికారులు హామీ ఇవ్వడంతో 13 రోజులుగా జరుపుతున్న నిరవధిక సమ్మెను నిలిపేస్తున్నట్లు సిఐటియు, తాగునీటి సరఫరా కార్మికులు తెలియజేశారు. మంగళవారం సాయంత్రం నుంచే విధుల్లోకి వెళ్లి మోటార్లను ఆన్ చేశారు. సమస్యల పరిష్కారంపై స్పందించి పరిష్కరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. చర్చలు ఫలించడంతో కార్మికులు నగరంలో విజయోత్సవ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సిఐటియు జిల్లా అధ్యక్షురాలు ఎం.నాగమణి, నగర కార్యదర్శి వై.వెంకట నారాయణ, రూరల్ నాయకులు మన్నీల రామాంజి, శ్రీ సత్యసాయి కార్మికుల యూనియన్ గౌరవ సలహాదారులు తిప్పేస్వామి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, అధ్యక్షులు మల్లాకాలువ ఈశ్వరయ్య, కోశాధికారి శ్రీరాములు, నాయకులు మధుసూదన, ఆచారి, ప్రసాద్, లక్ష్మిరెడ్డి, శ్రీరామ్ రెడ్డి కార్మికుల యూనియన్ అధ్యక్షులు ఎర్రిస్వామి, కోశాధికారి వన్నూరు స్వామి, నాయకులు నరేష్, రమేష్, హిందూపురం సోమశేఖర, రాము, అశోక్ పాల్గొన్నారు.

ఎసిబి వలలో కూడేరు ఎంఇఒ

రూ.2 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ అధికారి



ఎసిబి అధికారులకు పట్టుబడ్డ ఎంఇఒ చంద్రశేఖర్

ప్రజాశక్తి-అనంతపురం

ప్రయివేటు పాఠశాలకు సంబంధించిన అనుమతుల కోసం లంచం తీసుకుంటూ ఉండగా ఎంఇఒను ఎసిబి అధికారులు పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... అనంతపురం జిల్లా కూడేరు ఎంఈవోగా చంద్రశేఖర్ పని చేస్తున్నారు. పాఠశాలకు సంబంధించి ఓ అనుమతి కోసం కూడేరు మండలం గొటుకూరు వద్దగల వెరీడైన్ఎకాల్ ఇంటర్నేషనల్ స్కూల్ నుంచి రూ.2లక్షల రూపాయలు డిమాండ్ చేశారు. దీంతో ఆ ప్రయివేటు పాఠశాల యాజమాన్యం ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. స్పందించిన ఏసీబీ అధికారులు మంగళవారం సాయంత్రం పాఠశాలకు చెందిన సాగర్ అనే వ్యక్తికి రూ.2 లక్షల నగదు ఇచ్చి పంపారు. అనంతపురంలోని బళ్లారి బైపాస్ రోడ్‌లో రూ.2 లక్షల లంచం తీసుకుంటూ ఉండగా ఎసిబి అధికారులు పట్టుకున్నారు. ఎంఇఒను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు ఎసిబిసి అధికారులు తెలియజేశారు.



సాధన చేస్తున్న క్రీడాకారులు

క్రికెటర్ల ముమ్మర సాధన

ఆర్డీటీ మైదానంలో చెమటోడ్చిన క్రీడాకారులు

ప్రజాశక్తి-అనంతపురం

దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ నేపథ్యంలో మెరుగైన ఫలితం సాధించేందుకు పట్టుదలతో ఇండియా ఏ, బీ, సీ, డీ టీమ్ క్రీడాకారులు మంగళవారం స్థానిక ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజ్‌లో కసరత్తు చేశారు. ఇప్పటికే రెండు రౌండ్ల మ్యాచ్‌లు పూర్తి కాగా ఆఖరి రౌండ్ మ్యాచ్ ఈ నెల 19 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగానే తిలక్ వర్మ, శివందుబే, తనూష్ కోటియన్, రింకూ సింగ్, రాహుల్ చాహర్‌తో పాటు పలువురు క్రీడాకారులు మైదానంలో తీవ్ర కసరత్తులు చేసిన తర్వాత.. నెట్స్‌లో బ్యాటింగ్, బౌలింగ్ సాధన చేశారు. క్రీడాకారులు అందరూ మైదానంలో ముమ్మర సాధన చేస్తూ కన్పించారు.



నెట్‌లో బ్యాటింగ్ ప్రాక్టీస్

ఘనంగా గిరి ప్రదక్షిణ

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

పుట్టపర్తి పట్టణంలో ప్రతి పౌర్ణమికి నిర్వహించే గిరి ప్రదక్షిణను సత్యసాయి భక్తులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం సాయంత్రం ప్రశాంతి నిలయం గణేష్ గేట్ వద్ద ప్రత్యేకంగా తయారుచేసిన వాహనంలో సత్యసాయి చిత్రపటాన్ని ఉంచి ఊరేగించారు. గణేష్ గేట్ నుంచి ఈ గిరి ప్రదర్శన మొదలై గోకులం, గణేష్ సర్కిల్, జానకి రామయ్య పెట్రోల్ బంక్, పెద్ద కమ్మవారిపల్లి చింత తోపు, పట్టణంలోని పెద్ద బజారు మీదుగా గణేష్ గేటు వద్దకు మొత్తం 7 కిలోమీటర్లు తిరిగి చేరుకుంది. ఈ కార్యక్రమంలో దేశ విదేశీ భక్తులు పాల్గొని భక్తి గీతాలు ఆలపిస్తూ గిరి ప్రదర్శనలో పాల్గొన్నారు.



పుట్టపర్తి పురవీధుల్లో నిర్వహిస్తున్న గిరి ప్రదర్శన

విద్యార్థులకు ఉపాధ్యాయులే మార్గదర్శకులు

న్యాయమూర్తి దుర్గా ప్రసాద్

ప్రజాశక్తి- హిందూపురం

ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన పెంచుకోవాలని తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా అదనపు జిల్లా న్యాయమూర్తి దుర్గా ప్రసాద్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎస్ డి జి ఎస్ కళాశాలలో కళాశాల కమిటీ అధ్యక్షులు రేవూరి చంద్రమోహన్ అధ్యక్షత చట్టాలు, వ్యక్తిత్వ వికాసంపై జరిగిన సదస్సుకు ముఖ్య అతిథిగా న్యాయమూర్తి దుర్గాప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు వారి తల్లిదండ్రులే నిజమైన హీరోలని, ఉపాధ్యాయులు మార్గదర్శకులని అన్నారు. విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉన్న సమయాన్ని వధా చేసుకోకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. వన్ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు మాట్లాడుతూ, ఒక్కసారి ఎవరి పైన పోలీస్ కేసు నమోదయితే ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత కోల్పోతారన్నారు. అనంతరం న్యాయమూర్తి దంపతులకు కళాశాల తరపున ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జెఎస్‌విఎస్ ప్రసాద్, ఎంబీఏ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నాగేంద్ర కుమార్, వివేకానంద పాఠశాల ప్రిన్సిపల్ హరీష్ బాబు, క్రాంతి రేఖ, కళాశాల ఎన్‌సిసి అధికారి ఫణీంద్ర, ఎన్ఎస్ఎస్ అధికారి రాజన్న, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



న్యాయమూర్తి దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

ఘనంగా పెరియర్ రామస్వామి జయంతి



రామస్వామి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-హిందూపురం

ద్రావిడ ఉద్యమ పితామహుడు పెరియర్ రామస్వామి 145వ జయంతి వేడుకలు మంగళవారం బిఎస్‌పి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యలయం వద్ద ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి శ్రీ రాములు మాట్లాడుతూ పెరియర్ రామస్వామి సమాజంలోని అంటరానితనానికి మూడనమ్మకాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా ట్రెజరర్ హరికుమార్, నియోజకవర్గ నాయకులు సుబ్బరాయప్ప, దాసరి ఈశ్వరయ్య, ఎమ్మెల్ నారాయణ, నరసింహులు, ప్రసాద్, బాలమ్ గంగాధర్, తిరుమలేష్, చంద్ర, సంతేబిదనూర్ శివ, స్టూడియో గంగాధర్, పెద్దన్న, పల్లా నరసింహులు, బాబన్న తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : రజక అభివృద్ధి దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి శీనా అధ్వర్యంలో పెరియర్ రామస్వామి 145వ జయంతి వేడుకలు ఘనంగా న్విహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బియస్పీ రాష్ట్ర కార్యదర్శి, బహుజన ఉద్యమ నాయకుడు షేక్ ఇర్ఫాన్ హాజరై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో అంజి, బాబు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన కదిరి డీఎస్పీ

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

జిల్లా ఎస్పీని కదిరి డిఎస్పి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కదిరి సబ్ డివిజన్ నూతన డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శివన్నారాయణ స్వామి జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఎస్పీ చాంబర్లో జిల్లా ఎస్పీ వి.రత్న ని కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతంగా కలగకుండా చర్యలు చేపట్టాలని, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్టవేయాలని ఆదేశించారు.

జాబ్‌మేళాలో 110 మంది ఉద్యోగాలకు ఎంపిక



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన జాబ్ మేళాకు 161 మంది హాజరుకాగా 110 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ ప్రముఖ కంపెనీలలో అమర రాజా కంపెనీ ఒకటిగా ఉందన్నారు. తాము ఆ కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి జాబ్‌మేళా నిర్వహించామన్నారు. భవిష్యత్తులో ఏపీని పరిశ్రమల హబ్ గా మార్చడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నాడన్నారు. 20 లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకొంటోందన్నారు. అనంతరం ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమర రాజా కంపెనీ ప్రతినిధులు కళ్యాణ్, చిట్టిబాబు, ఏపీడీ కంపెనీ ప్రతినిధి చంద్రశేఖర్, టిడిపి పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, మాజీ పుడా చైర్మన్ కడియాల సుధాకర్ నాయుడు, పార్టీ జిల్లాకార్యదర్శి సామకోటి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు

ఎమ్మెల్యే ఎంఎస్.రాజు



ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

ప్రజాశక్తి మడకశిర

నియోజకవర్గ పరిధిలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని రహదారులు విశ్రాంతి భవనములో ఏర్పాటుచేసిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ఏ గ్రామంలోనూ తాగునీటి సమస్య అనేదే ఉండకూడదన్నారు. నియోజకవర్గంలోని 5మండలాల పరిధిలో నెలకొన్న తాగునీటి సమస్య నివారణకు రెండు నెలల్లో 60బోర్లు తవ్వించి శాశ్వత పరిష్కారానికి అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 25 రోజుల నుంచి శ్రీరామిరెడ్డి తాగునీరు రావడం లేదని నియోజకవర్గం లోని శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులకు వెంటనే వేతనాలు అందించాలని అన్నారు. రూ.5లక్షలు పైబడి ఉన్న పనులకు వెంటనే టెండర్లు పిలిచి పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సమస్య లేకుండా నియంత్రికలు ఏర్పాటు చేయాలి అని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, బీసీ సాధికారిక కుంచిటి వక్కరగా రాష్ట్ర కన్వీనర్ వివిఎం పాండురంగప్ప, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి సురేష్, జిల్లా తెలుగు యువత కార్యదర్శి గుడ్డ గుడికి మారుతి ప్రసాద్, కన్వీనర్లు మనోహర్, లక్ష్మీనారాయణ ఆసుపత్రి కమిటీ మెంబర్ కృష్ణమూర్తి, ఆర్‌డబ్ల్యూఎస్ డిఇ మను నాయక్, ఐదు మండలాల ఇంజనీర్లు సిబ్బంది పాల్గొన్నారు.

పేకాట, మట్కా కనిపించకూడదు : నియోజకవర్గం లో పేకాట మట్కా అనేది కనబడకూడదని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పోలీసులకు సూచించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు పేకాట, మట్కా వంటి వ్యసనాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. సరిహద్దు ప్రాంతాల్లో గట్టి నిఘా ఉంచి కర్నాటక మద్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు రామారావు, మనోహర్, ఎస్ఐలు రాజశేఖర్, వెంకటేష్, ఎఎస్ఐలు బ్రహ్మానంద రెడ్డి చంద్ర పాల్గొన్నారు.

ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరి : రైతులు సాగుచేసిన ప్రతి పంటకు ఈక్రాప్ బుకింగ్ చేయాలని, రైతుల నుంచి డ్రిప్ ఇరిగేషన్‌కు సంబంధించి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు సంబంధిత అధికారులను, సిబ్బందిని హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని యాదవ కళ్యాణ మండపంలో నియోజకవర్గస్థాయి వ్యవసాయ శాఖ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గోనిపేటలో సెల్‌టవర్ ఏర్పాటుకు వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, గ్రామస్తులు

ప్రజాశక్తి -పెనుకొండ టౌన్

మండలంలోని గోనిపేట గ్రామంలో సెల్ టవర్ ఏర్పాటు చేయాలని జెవివి జిల్లా కార్యదర్శి హరి కోరారు. ఈ మేరకు జెవివి నాయకులు బుధవారం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జూనియర్ టెలీకామ్ ఆఫీసర్‌కి అందజేశారు. ఈసందర్భంగా హరి మాట్లాడుతూ పట్టణానికి సుమారు 8 కిలోమీటర్ల దూరంలో కొండల మధ్యన గోనిపేట గ్రామం ఉందన్నారు. గ్రామంలో దాదాపు రెండు వేల జనాభా, 1030 మంది ఓటర్లు వున్నారన్నారు. వ్యవసాయం, కూలీ, భవననిర్మాణ కార్మికులు, ఆటో, పాడి పరిశ్రమ వీరి ప్రధాన జీవనాధారమని చెప్పారు. చదువు కోసం విద్యార్థులు పట్టణానికి వస్తుంటారని, గ్రామంలో ప్రాథమిక పాఠశాల, రెండు అంగన్వాడీ కేంద్రాలు, రైతుభరోసా కేంద్రం, గ్రామ సచివాలయం, హెల్త్ సెంటర్ వున్నాయన్నారు. ప్రజల నిత్య జీవితంలో భాగమైన సెల్ ఫోన్‌ను గ్రామంలో వందలాది మంది వాడుతున్నారని ఇక్కడ సెల్ టవర్ లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. గ్రామస్తులు పలుమార్లు అధికారులకు, ప్రభుత్వాలకు విన్నవించుకున్నా ఫలితం కన్పించలేదన్నారు. ఇప్పటికైనా సెల్ టవర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెవివి జోన్ కమిటీ సభ్యులు కె. రవి, వెంకటేశ్వర్లు, గ్రామస్తులు ఆటో వెంకటేష్, అది, కె.వెంకటేష్, అశ్వర్థ, నాగరాజు పాల్గొన్నారు.

న్యాయం చేయండి

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

అధికారులు తమకు చెందిన భూమిని ఇతరుల పేరుతో మార్చేశారని ఈ విషయంతో తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు స్థానిక తహశీల్దార్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. మండలంలోని గంగిరెడ్డిపల్లికి చెందిన బత్యాల రంగప్ప కుమారులు తహశీల్దార్ అనుపమకు వినతిపత్రం అందజేసి తమకు జరిగిన అన్యాయంపై వివరించారు. అమగొండపాళ్యం రెవెన్యూ గ్రామం సర్వే నంబరు 172-4లో 12.05 ఎకరాల భూమికి 1946 సంవత్సరంలో హక్కు పత్రాలు పొందామని, ఈ భూమి కుటుంబ పెద్ద బత్యాల నరసింహప్ప పేరుతో ఉందని అన్నారు. కుటుంబ పెద్ద మృతిచెందడంతో వారసులుగా అన్నదమ్ములమైన తాము హద్దులు ఏర్పాటు చేసుకుని పంటలు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని చెప్పారు. అయితే ఇటీవల తమ తండ్రి పేరున ఉన్న భూమిని సర్వే నంబరు 172-4ను చూపుతూ ఖాతా నెంబరు 1673 కింద 6.00 ఎకరాలు, 1674 ఖాతా కింద మరో 6.05 ఎకరాలను గోరంట్లకు చెందిన రాఘవేంద్రరావు, శమంతకమణి పేరుతో 1-బిలు, పాస్ పుస్తకాలు మంజూరు చేశారని వాపోయారు. సమస్యను గుర్తించి తమకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలి



విద్యార్థికి ఆల్‌బెండాజోల్ మాత్ర వేస్తున్న కలెక్టర్ చేతన్

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ,స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం పుట్టపర్తి పరిధిలోని చిన్నంపల్లి జడ్పీ హైస్కూల్‌లో ఆల్‌బెండాజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఒ మంజువాణి, పాఠశాల హెచ్ఎం ప్రభావతి, మెడికల్ ఆఫీసర్ కుల్లాయప్ప నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 19 ఏళ్ల లోపు పిల్లలు అందరూ ఆల్ బెండజోల్ మాత్రలు తప్పక వేసుకోవాలని తెలిపారు బాలబాలికలలో రక్తహీనతకు ప్రధానంగా జీర్ణవ్యవస్థలో చేరిన నులి పురుగులు కారణమవుతున్నాయని, వీటిని అరికట్టేందుకు ప్రతి ఏటా జాతీయ నులిపురుగుల నివారణ దినాన్ని ఉద్యమ స్థాయిలో నిర్వహించడం జరుగుతోందన్నారు. 1 నుండి 19 వయస్సు కలిగిన సుమారు 3,81,000 మంది ఉన్నారు. వారందరికీ ఈరోజు అన్ని శాఖల సమన్వంతో 96.98 శాతం అల్ బెండజాల్ మాత్రలు వేయడం జరిగిందని పేర్కొన్నారు. మిగిలిన వారికి సెప్టెంబర్ నెల 20వ తేదీన డి వార్మింగ్ మాత్రలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిశుభ్రత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

అగళి : మండలం లోని ప్రాథమిక ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు వర్కర్ల ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని నిర్వహించారు. అందులో భాగంగా విద్యార్థులకు ఆల్‌బెండాజోల్ మాత్రలను వేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శివానంద్, గాయిత్రి, అంగన్వాడి సూపర్వైజర్ లీలావతి తదితరులు పాల్గొన్నారు.

మడకశిర : జాతీయ నులి పురుగుల దినోత్సవంలో భాగంగా కల్లుమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, అంగన్వాడి సెంటర్లలోని విద్యార్థులకు ఆల్‌బెండాజోల్ మాత్రలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఉపాధ్యాయులు అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

ఓబుళదేవర చెరువు : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా మండల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలను నులిపురుగుల నివారణ మాత్రలను వేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, వారి తల్లులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్ :మండలంలోని రావులచెర్వు గ్రామ యుపి, ప్రాథమికోన్నత పాఠశాల నందు విద్యార్థులకు ఎంపిడిఒ అబ్దుల్ నబీ చేతుల మీదుగా నులి పురుగు నివారణ మాత్రలను పంపిణీ చేశారు. అదే విధంగా ధర్మపురి, రేగాటిపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఈ మాత్రలను అందజేశారు.

విద్యాసామగ్రి పంపిణీ

పెనుకొండ : పట్టణంలోని ప్రభుత్వ జెడ్పీ సెంట్రల్ హైస్కూల్ విద్యార్థులకు డాక్టర్ గోపీనాథ్ విద్యాసామగ్రిని మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు కవిత, డాక్టర్ గోపీనాథ్, నాయకులు రామకృష్ణ, రామాంజి, రవి, హరీష్, హనుమంతు, మురళి, సుభద్రమ్మ, మమత, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

అగళి : స్థానిక ఆర్డీటీ భవనంలో మంగళవారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. బెంగళూరులోని శంకర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఉమేష్, సర్పంచి రవికుమార్, కృష్ణప్ప, జయన్న, రాజగోపాల్, హనుమంతరాయప్ప, భూతరాజు, రంగనాథ్, మంజునాథ్, జయన్న, నింగన్న, రంగనాథ్, యంజేరి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

ఓబుళదేవర చెరువు : మండల పరిధిలోని పలు బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి మంగళవారం ఆర్థికసాయం అందజేశారు. వేమారెడ్డిపల్లికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు నాగరాజు కుమారుడు మహేష్ మృతి చెందగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన శ్రీనివాసులు ఇటీవలే మృతిచెందడంతో మృతుని భార్య శివమ్మను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పిట్ట ఓబుల్ రెడ్డి, మండల కన్వీనర్ జయచంద్ర, పీట్ల సుధాకర్ ,అంజినప్ప, ఆరిఫ్ ఖాన్, షాను, నిజాం, కంచి సురేష్, మస్తానమ్మ పాల్గొన్నారు.

19న స్కూల్ గేమ్ ఫెడరేషన్ పోటీలు

బుక్కపట్నం : ఈ నెల 19న మండల స్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఇఒ గోపాల్ నాయక్ తెలిపారు. అండర్ 14, 17 విభాగంలో మండల పరిధిలోని పాఠశాలల బాల, బాలికలకు 19, 20 తేదీలలో ఈ పోటీలు జరుగుతాయని తెలిపారు. ఖోఖో, చెస్, వాలీబాల్, కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్, మరియు అథ్లెటిక్ పోటీలు జరుగుతాయని చెప్పారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులు నియోజవర్గ స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

గ్రంథాలయానికి క్యాన్ వితరణ

కొత్తచెరువు : శాఖ గ్రంథాలయంలో పాఠకులకు దాహార్తి తీర్చడానికి రిటైర్డ్ ఎంపీడీవో మహమ్మద్ తన సొంత నిధులతో కూల్ వాటర్ క్యాన్‌ను గ్రంథాలయ అధికారి కె జయరాంకు, అందజేశారు. ఈ కార్యక్రమంలో అటెండర్ వెంకటరమణప్ప, పాఠకులు కిష్టప్ప, రామాచారి, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

కొత్తచెరువు : మండల పరిధిలోని బండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొత్తచెరువు, బుక్కపట్నం ,పుట్టపర్తి మండలాల తెలుగు ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఉత్తమ ఉపాధ్యాయుడిగా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న బుక్కపట్నం బాలుర ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు మాణిక్యం ఇస్సాను ఈసందర్భంగా హెచ్ఎంలు, ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకటరమణ, ఉపాధ్యాయులు విశ్వేశ్వరరావు, జనార్ధన, కిలారి హరి ,అనంతలక్ష్మి, నాగరత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

21న స్పోర్ట్స్ మీట్

పుట్టపర్తి రూరల్ : మండల పరిధిలోని చిన్న పల్లి జడ్పీహెచ్ స్కూల్ లో ఈనెల 21న స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నట్లు ఎంఇఒ బొల్లె ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు , విద్యాసంస్థల విద్యార్థిని విద్యార్థులు ఈ గేమ్స్ లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

రొద్దం : మండలంలోని గోనిమేకలపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్ మాల జయరామప్ప భార్య తిప్పక్క (50) అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న ఎంపీ పార్థసారథి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే విధంగా మంత్రి సవిత భర్త మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్బరత్నమ్మ, నరసింహులు, వెంకటరామిరెడ్డి, మాధవనాయుడు, చంద్రమౌళి, హరీష్, అశ్వర్థనారాయణ, వేణుగోపాల్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పక్కాగృహాలు ప్రారంభం





పక్కాగృహాలను ప్రారంభిస్తున్న ఎంపీ పార్థసారథి, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్. రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల, తదితరులు

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు కలెక్టర్ టిఎస్ చేతన్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తాళాలు అందజేశారు. మంగళవారం కలెక్టరేట్లో పట్టణంలోని సీఎం ఆవాజ్ యువజన పథకం క్రింద గహ నిర్మాణాలు పూర్తి చేసిన లబ్ధిదారులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఓబుళపతి, హౌసింగ్ పీడీ వెంకటనారాయణ, మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాదతో పాటు టిడ్కో అధికారులు, గృహ నిర్మాణ శాఖ అధికారులు, మెప్మా అధికారులు పాల్గొన్నారు.

పెనుకొండ టౌన్ : పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీ సమీపంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన - గ్రామీణ /అర్బన్ గృహాలను హిందూపురం పార్లమెంటు సభ్యులు బికె. పార్థసారథి మంగళవారం ప్రారంభించారు. అనంతరం అధికారులతో కాలనీలో ఇళ్ల నిర్మాణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీధర్, ఎంపిడిఒ శివశంకరప్ప , గృహ నిర్మాణ శాఖ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మడకశిర : పట్టణంలోని పెద్దమ్మ గుడి కాలనీలో పిఎం ఆవాస్ యోజన పథకం కింద నిర్మించిన గృహాలను ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి కుంచిటి ఒక్కలిగా రాష్ట్ర కన్వీనర్ వి ఎ పాండురంగప్ప ,కమిషనర్ రంగస్వామి, పట్టణ కన్వీనర్ మనోహర్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు భక్తార్ సాబ్ లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు రాజా,ఉమాశంకర్, రమేష్, బలరాం, తిమ్మరాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పెనుకొండ : ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ అర్బన్ పథకం కింద నిర్మించిన గృహాలను తెలుగుదేశం స్థానిక నాయకులు గహాలను అధికారులతో కలసి మంగళవారం పరిశీలించారు. కాలనీ మౌలిక వసతులు గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, అశ్వర్థ నారాయణ, ప్రసాద్,త్రివేంద్ర, సుబ్రహ్మణ్యం,ఈడిగ హరీష్,నిషార్,సనావుల్లా,, లక్ష్మి దేవమ్మ జనసేన శ్రీదేవి, గోపాల్, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

మొక్కలు అందజేత



మొక్కలతో విద్యార్థులు, నాయకులు

ప్రజాశక్తి -- పరిగి

మండల కేంద్రంలో పరిగి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జంగాలపల్లి ప్రైమరీ పాఠశాలలో 200 పైగా మొక్కలు నాటారు. వాటిని సంరక్షించే బాధ్యతను పరిగి వేణుగోపాలరావు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హసీనాసుల్తానా, ఎంఇఒ లక్ష్మీదేవి, శేషాచలం, పర్యావరణవేత్త భాస్కర్ రెడ్డితోపాటు టిడిపి మండల కన్వీనర్ గోవింద్ రెడ్డి, మాజీ జడ్పిటిసి సూర్యనారాయణ, నాయకులు బంగారుచంద్ర, చంద్రశేఖర్ రెడ్డి, నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి - కొత్తచెరువు

కొత్త చెరువులోని పాత తహశీల్దార్ కార్యాలయం సమీపాన అద్దె ఇంటిలో నివాసం ఉంటున్న యువకుడు మంగళవారం మధ్యాహ్నం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈఘటనకు సంబందించి పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు... భార్గవ్ (27) అనే వ్యక్తి డ్రైవర్‌గా వెళ్తూ జీవించేవాడు. ఈ నేపథ్యంలో ఇదే గ్రామానికి చెందిన ఓ మహిళతో ఏడు సంవత్సరాలుగా సహజీవనం చేస్తున్నాడు. అయితే ఈమె ప్రవర్తన సరిగా లేకపోవడంతో పలుమార్లు ఘర్షణలు కూడా జరిగాయి. ఈమె మరొకరితో వివాహేతర సంబంధం కొనసాగిస్తోంది. ఈ విషయం తెలుసుకున్న భార్గవ్ ఆమెను తీవ్రంగా మందలించాడు. దీనితో వారం రోజుల కిందట పోలీస్ స్టేషన్‌కు వారి పంచాయతీ వెళ్లడంతో వారు ఇరువురికి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. అనంతరం ఆమె వివాహేతర సంబంధం కొనసాగిస్తున్న వ్యక్తిని తీసుకుని గ్రామం వదిలి వెళ్లిపోయింది. దీంతో మనస్థాపానికి గురైన భార్గవ్ మంగళవారం మధ్యాహ్నం ఇంటిలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలాన్ని పరిశీలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కేబుల్ వైర్లు, స్టార్టర్లు చోరీ

ప్రజాశక్తి - బత్తలపల్లి

పంచాయతీ స్కీం బోర్ల వద్ద ఏర్పాటు చేసిన మోటార్లకు సంబంధించిన కేబుల్ వైరును, స్టార్టర్లను గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం రాత్రి చోరీలకు పాల్పడినట్లు ఓబుళాపురం పంచాయతీ ప్రజలు తెలిపారు. మండలంలోని ఓబుళాపురం పంచాయతీ పరిధిలోని కోడేకండ్ల, రామాపురం గ్రామాల వద్ద పంచాయతీ స్కీం బోర్లను మూడు ఏర్పాటు చేశారు. వీటికి విద్యుత్ లైను నుంచి మోటార్ వరకు ఏర్పాటు చేసిన కేబుల్ వైరును. స్టార్టర్లను గుర్తు తెలియని వ్యక్తులు చోరీలకు పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు. దీంతో గ్రామాలకు తాగునీటి సరఫరా నిలిచిపోయి ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇంతకు ముందు కూడా ఇలాగే చేస్తే వాటిని మరమ్మతులు చేయించారన్నారు. సోమవారం రాత్రి అదేవిధంగా చోరీలకు పాల్పడినట్లు తెలిపారు.

కర్నాటక మద్యం పట్టివేత

ప్రజాశక్తి - ముదిగుబ్బ

మండల పరిధిలోని కొండగట్టుపల్లి గ్రామ శివారు లోని గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు పక్కన ముగ్గురు వ్యక్తుల నుంచి కర్నాటక మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు సిఐ శ్యామరావు, ఎస్ఐ నరసింహుడు తెలిపారు. తమకు వచ్చిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి నిందితులను అదుపులోకి తీసుకుని కర్నాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు.

వినియోగదారులను మోసం చేస్తే చర్యలు

ప్రజాశక్తి-సోమందేపల్లి

కిరాణా షాపు యజమానులు వినియోగదారులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని తూనికల కొలతల అధికారి శివశంకర్ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన మంగళవారం మండల కేంద్రంలోని వ్యాపార సముదాయాలను తనిఖీ నిర్వహించారు. ఎన్టీఆర్ సర్కిల్ లో గల ఒక కిరాణా షాపులో బియ్యపుబస్తాలో తక్కువ తూకం ఉండటంతో కేసు నమోదు చేశారు.

ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి బత్తలపల్లి

ఖరీఫ్ సీజన్లో వర్షాభావం వల్ల వేరుశనగ పంట సాగు చేయని రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు కోసమే ప్రభుత్వం రాయితీపై ఉలవలు పంపిణీ చేస్తోందని ధర్మవరం నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు చల్లా శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని సంజీవపురం గ్రామ సచివాలయం వద్ద రైతులకు ప్రత్యామ్నాయ విత్తన పంపిణీని అగ్రికల్చర్ అసిస్టెంట్ లిఖితతో కలిసి చల్లా శ్రీనివాసులు ప్రారంభించారు. వేరుశనగ సాగు చేయని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామానాయుడు, గుర్రప్ప, నాయుడు, శివయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ వితరణ

ప్రజాశక్తి - బుక్కపట్నం

మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రైమరీ స్కూల్‌కు జనసేన పార్టీ టౌన్ కన్వీనర్ దాసరి శ్రీనివాసులు వాటర్ ట్యాంక్ ను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైమరీ స్కూల్‌లో తాగునీటి నీటి సౌకర్యం కొరకు సరైన సదుపాయాలు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందుల దృష్ట్యా వాటర్ ట్యాంకును వితరణ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాగభూషణం, బాలాజీ, శివ ప్రసాద్, శ్రీరాములు, శ్రీనివాసులు, రాము తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతతోనే సంపూర్ణ ఆరోగ్యం



కొత్తచెరువులో నిర్వహించిన ర్యాలీలో కలెక్టర్, తదితరులు



హిందూపురంలో ఏర్పాటు చేసిన మానవహారం

ప్రజాశక్తి-కొత్తచెరువు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యం సాధ్యమవుతుందని కలెక్టర్ టిఎస్ చేతన్ తెలిపారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం విద్యార్థులు వివిధ శాఖల అధికారులు గాంధీనగర్ పాఠశాల నుండి నాలుగు రోడ్ల కూడలి వరక్తు ర్యాలీ నిర్వహించారు అనంతరం నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో వీధుల్లో పాఠశాలల్లో కళాశాలలో ప్రభుత్వ ఆసుపత్రులను పరిశుభ్రతగా ఉంచాలన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో భాగ్యరేఖ, డిఆర్‌డిఎ పీడీ నరసయ్య, మండల స్పెషల్ ఆఫీసర్ శివ రంగ ప్రసాద్, పుట్టపర్తి డిఎల్‌పిఒ శివకుమారి, ఎంపీడీవో బారన్ సాహెబ్, ఎంఇఒలు రెడ్డప్ప, జయచంద్ర, డిటి స్వాతి, ఏపీవో నాగిరెడ్డి, కార్యదర్శి సురేందర్ రెడ్డి, సర్పంచి రాధా నాగరాజు, ఎంపీటీసీ రఫీ, అంగన్వాడీ కార్యకర్తలు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : స్వచ్ఛతతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మున్సిపల్ ఎంఇ విశ్వనాథ్, కౌన్సిలర్ రమేష్ కుమార్ అన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా హిందూపురం పురపాలక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ చేపట్టారు. పాఠశాల ఆవరణాన్ని అధికారులు, ప్రజా ప్రతినిధులు శుభ్రం చేశారు. అనంతరం విద్యార్థులతో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇలు, ఎఇలతో పాటు శానిటరీ ఇన్‌పెక్టర్లు శంకర్, నిజాంతో పాటు మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, ఎంజిఎం పాఠశాల హెచ్ఎం సామ్రాజ్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అదే విధంగా హిందూపురం రూరల్ మండలం తూమకుంటలో సర్పంచ్ రత్నమ్మ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం జరిగింది.

లేపాక్షి : మండల కేంద్రంలో మంగళవారం పంచాయతీ సర్పంచ్ ఆదినారాయణ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. అదేవిదంగా విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ శివన్న, పంచాయతీ కార్యదర్శులు మారుతీ, విజయ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్తచెరువు : పాఠశాలలను ఉపాధ్యాయులు విద్యార్థులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సూచించారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమములో భాగంగా మంగళవారం కొత్తచెరువు లోనే బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్టోబర్ 2 తేదీ వరకు ప్రతి గ్రామంలో ఒక్కొక్క రోజు ఒక్కొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతకు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వత్తివిద్య అధికారి లాజర్, డిఎల్‌పిఒ శివకుమారి, ఎంపీడీవో బారాన్‌సాహెబ్, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ ఓబులేసు, సర్పంచి రాధ, కార్యదర్శి సురేందర్ రెడ్డి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, మాజీ జడ్పిటిసి లక్ష్మీనారాయణ, టౌన్ కన్వీనర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

మడకశిర : పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని ఆర్టీసీ డిపో మేనేజర్ రామసుబ్బయ్య తెలిపారు. రవాణా శాఖ విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛతే సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మానంద రెడ్డి, హనుమంత రాయప్ప , ఏపీ పిటిడి ఎంప్లాయిస్ యూనియన్ డిపో ట్రెజరర్ శివకుమార్, అజమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

ఓబుళదేవర చెరువు : మండల పరిధిలోని కొండకమర్ల గ్రామపంచాయతీలో ఎంపీడీవో వరలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి పరిసరాల పరిశుభ్రత, దాని ప్రాధాన్యత, మరుగుదొడ్ల యొక్క ఆవశ్యకత, పర్యావరణ పరిరక్షణ తదితర విషయాలపై అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ, సచివాలయ అధికారులు, అంగన్వాడీ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్ : ధర్మవరం మండలంలోని రావులచెరువు గ్రామంలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈసందర్భంగా వారు పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు.

గాండ్లపెంట : స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎంపీడీవో రామా నాయక్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ గురించి ఈసందర్భంగా ఎంపిడిఒ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు కృష్ణ నాయక్, శ్రీనివాసులు, హెచ్ఎం సిద్ధారెడ్డి, ఉపాధ్యాయులు పామిడి ముంతాజ్ ఆలీ, రత్నం, ఎపిఎం సూర్యనారాయణ, వైద్యాధికారి మహేశ్వర భారతి ప్రసాద్ ప్రజా ప్రతినిధులు ఆశ వర్కర్లు అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు :నల్లచెరువు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా కార్మికులకు బిపి, షుగర్, హెచ్‌బి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు అందజేశారు.

బుక్కపట్నం : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ నాగలక్ష్మి రాజు, ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని శివాలయం వీధిలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పలు వీధులలో బ్లీచింగ్ చల్లించి పరిసర ప్రాంతాలను శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది వెంకటేశ్వర్లు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : పరిసరాలు పరిశుభ్రత మనందరి బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ పేర్కొన్నారు. స్వచ్ఛత హి సేవ 2024 లో భాగంగా మంగళవారం పట్టణంలోని ప్రధాన రహదారుల పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.

గుడిబండ : మండలంలోని చిగతూర్పి గ్రామంలో మంగళవారం స్వచ్ఛ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం ముత్యాలప్ప, సీసీలు శ్రీధర్, శాంతమ్మ పాల్గొన్నారు.

రొద్దం : మండలంలోనిబూచేర్ల, లోచర్ల,తదితర గ్రామాలలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రాబర్ట్‌విల్సన్, ఇఒఆర్‌డి కేశవరెడ్డి, కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

పుట్టపర్తి క్రైమ్ :జిల్లాలోని ఆరు ఆర్టీసీ డిపోలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా ప్రజా రవాణా అధికారి మధుసూదన్ పేర్కొన్నారు. మంగళవారం పుట్టపర్తి ఆర్టీసీ డిపోలో ఉద్యోగులతో కలిసి స్వచ్ఛత హి సేవలో భాగంగా శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ప్రతి డిపోలోను స్వచ్ఛందంగా పరిశుభ్రతపై ఉద్యోగులు కార్మికులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఇనయతుల్లా, ఎస్‌టిఐ పెద్దన్న, ఎంసీ విజయకుమార్, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

ముదిగుబ్బ : స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలకేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొడ్డు మర్రి ఆదినారాయణ యాదవ్, నాయకులు సోమల ప్రకాష్ నాయుడు, తుమ్మల మనోహర్ తదితరులతో పాటు మండల అధికారులు పాల్గొన్నారు.

నల్లమాడ : గోపేపల్లి గ్రామపంచాయతీలోని రాగానిపల్లిలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ భాస్కర్, డిజిటల్ అసిస్టెంట్ లోకేష్, వెల్ఫేర్ అసిస్టెంట్ చరణ్, చిటిఫల రాజిరెడ్డి, వల్లం రామచంద్ర తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆవరణంలో గ్రామ వార్డు సచివాలయం ముందర మనవహారం నిర్వహించారు. ప్లాస్టిక్, పాలిథిన్ వస్తువులను పూర్తిగా అరికట్టినప్పుడే గ్రామాలు స్వచ్ఛత వైపు అడుగులు పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జనార్ధన్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

పుట్టపర్తి క్రైమ్ : స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద, చైర్మన్ ఓబుళపతి ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నుంచి గోపురం వీధి మీదుగా బస్టాండ్ వరకు ఈ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో స్వచ్ఛభారత్ నిర్వహించి వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. అలాగే పర్యావరణాన్ని కాపాడి ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మున్సిపల్ కౌన్సిలర్లు, విద్యార్థులు, సిబ్బంది కార్మికులు పాల్గొన్నారు.